## వ్యవసాయ శాఖ పత్రికా ప్రకటన

పాసు పుస్తకం లేని రైతులకు రుణ మాఫీ అమలు చేయాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు శ్రీ కోదండ రెడ్డి గారు డిమాండ్ చేశారు. లక్ష లోపు రుణ మాఫీ అర్హత ఉన్న చాలా మంది రైతులకు ఇప్పటికి పాసు పుస్తకం అందలేదన్నారు. వీరందరినిగుర్తించి వారికిరుణ మాఫీ వర్తింప చేయలన్నారు.రుణ మాఫీతో రైతులకు ఎటువంటి ప్రయోజనం లేదని, ఐదేళ్ళుగాబ్యాంకులు వడ్డీ వసూలు చేయటంతో ఆ భారమంతా రైతుల పై పడిందన్నారు. నిధులు మొత్తానికి ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చిరుణ మాఫీచేయాలని సూచించారు.

## ప్రతి స్పందన

రుణ మాఫీకి సంబంధించిజారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులు నం.148 ప్రకారం రైతులు పంట మరియు బంగారం ఋణము పంట కొరకు 01.04.2014 తరువాత తీసుకుని 11.12.2018 నాటికీబకాయిఉంటే, అటువంటిబకాయలనుప్రభుత్వమే మాఫీ చేస్తుంది. రైతుల పాసు పుస్తకం లేదా ఖాతా నంబరు ఉంటే రుణ మాఫీ వర్తిస్తుంది